హాల్లో కూర్చుంది నిశాంత.

రెస్టారెంట్ స్టాఫ్ ఒక్కొక్కరూ పరిచయం చేసుకుంటున్నారు.

సిటీలో మన హోటల్‌కి మంచిపేరుంది. ఎలాటి వి.ఐ. పీ అయినా మన రెస్టారెంట్‌కి ఒక్కసారైనా వచ్చి వెళ్తాడు. అక్కడకు ఎలాంటి ప్రముఖులొచ్చారో చెప్తున్నాడు మేనేజర్ గర్వంగా .

"చూడండి ఫ్రెండ్స్......నాణ్యత విషయంలో మన హోటల్‌కి మంచి పేరుంది. వెరీగుడ్! యజమాని ఎవరో, ఏమిటో తెలికుండా యీ హోటల్‌కి మంచి పేరు రావడం కోసం కృషి చేసింది మీరు.

అందుకే ఇకనుంచి ఈ హోటల్‌కి వచ్చే ప్రాఫిట్‌లో పదిశాతం మీకే ఇస్తాను" నిశాంత ప్రకటన చెయ్యగానే స్టాఫ్ చప్పట్లు కొట్టారు.

"అలాగే వింటర్‌లో ఇక్కడ పనిచేయడం కష్టం కనుక మీకు వింటర్ ఎలవెన్స్‌ను ప్రకటిస్తున్నాను."

ఏ కంపెనీ రూల్స్‌లో లేని వింటర్ ఎలవెన్స్‌ను తమ యజమాని ప్రకటించడం చాలా ఆశ్చర్యంగా వుంది స్టాఫ్‌కి.

తనిక్కడ నెరవేర్చబోయే బృహత్తర కార్యానికి స్టాఫ్ మద్దతు చాలా అవసరం. అందుకే స్టాఫ్‌ని తనవైపు తిప్పుకోడానికి తిరుగులేని ఎత్తుగడ వేసింది నిశాంత.

అద్దాల్లోంచి కనబడుతున్న బయట రోడ్డువైపు చూస్తోంది నిశంత

సరిగ్గా అదే సమయంలో ఒక బ్లూ కలర్ మారతీ కారు ఆ రోడ్డు వైపు వెళ్ళడం గమనించిన నిశాంత-

గబగబా హాల్లోంచి బయటికొచ్చింది.

"ఎవరిదా మారుతీ కారు?" ప్రశ్నించింది నిశాంత.

"అనంతమూర్తిగారిది మేడమ్" ప్రక్కన వున్న మేనేజర్ చెప్పాడు "అనంతమూర్తిమీకు తెలుసా?"

"ఆయన మన వి.ఐ.పి. కస్టమర్స్‌లో ఒకరు మేడమ్ ! నెలకోసారి ఎవరో ఒక గెస్ట్‌ని ఆయనిక్కడకు తీసికొస్తారు" చెప్పాడతను.

అంటే ఆ కారులో వున్నది ఆనంతమూర్తా? సిద్ధార్థా?

ఆ కారులో వున్నది సిద్ధార్థే..............నిశాంత సిక్త్‌సెన్స్ బలంగా చెప్తోంది.

బ్లూ కలర్ కారు, నీలపు బిందువులా కనిపించేవరకు అలా చూస్తూ వుండిపోయింది నిశాంత.

నిశాంత ఊహించింది కరెక్టే

ఆ కారులో వున్నది సిద్ధార్థ ఒక్కడే, భట్టా ఫాల్స్‌నుంచి తనొస్తున్న సమయంలో తనకు కన్పించి మాయమైపోయిన ఆ అమ్మాయి గురించి రెండుగంటలసేపు ఆలోచించి మాయమైపోయిన ఆ అమ్మాయి మరోసారి సిటీలో ఎక్కడైనా కన్పిస్తుందేమోనని-

యంగ్ ప్యాలెస్‌లోంచి రహస్యంగా బయటపడిన ముసోరీలో ప్రతి రోడ్డునీ సిద్ధార్థ గాలిస్తున్న విషయం నిశాంతకు తెలీదు.

* * * * * * * * * *

చైనా బీజింగ్‌లోని స్కైలీవ్స్ హోటల్.

చైనా విదేశాంగ శాఖ ప్రతినిధులతో సమావేశం కోసం రహస్యంగా ప్రత్యేకంగా వచ్చాడు మహంత.

"మహంత సాబ్! మీకు తెలుసు. ప్రపంచానికి పోలీసుగా వ్యవహరించే అధికారాన్ని అమెరికా తనకు తానే దత్తం చేసుకుంది. తనమాట వినే ఐక్యరాజ్య సమితినుంచి ఎలాగో పొందిన అనుమతి ముసుగులో కొన్నిమార్లు, ఆ శ్రమ కూడా లేకుండా కొన్నిసార్లు పెత్తనం చేస్తోంది ప్రపంచాన్ని శాసించే శక్తి తనకే వుందని ఆమెరికా భ్రమ పడుతోంది. మీకు తెలుసు. అమెరికన్ నౌకదళాలు ఇటీవల మా చైనా రవాణా నౌక మిన్‌హార్ ముజ్‌ను ఆఖాతంలో ప్రవేశించకుండా చేసి అంతర్జాతీయ న్యాయశాస్త్రాన్ని, చైనా హక్కుల్ని అవహేళన చేశాయి. ఆ నౌకను అమెరికన్ నౌకాదళం ఏడురోజులపాటు తనకీ చేసి చివరికి రసాయనిక ఆయుధాల ఒప్పందం నిషేధించిన రసాయనికాలేవీ ఆందులో లేవని నిర్ధారించారు. ఇది చైనాను అవమానించడమే" ఆవేశంగా చెప్పుకుపోతున్నాడు చైనా వున్నతాధికారి.

"ఇంతకీ నా నుంచి మీకేం కావాలి?" సూటిగా వేశాడు మహంత.

ఆ అధికారి ఒక్కక్షణం తటపటాయించాడు.

"మినీ అణ్వస్త్రాల తయారీలో తొలిభాగంగా అమెరికా పరిశోధనల్ని చేపట్టిందని మాకు తెలుసు. భూగర్భంలో వుండే బంకర్లను సైతం ఛేదించగల ఈ అణ్వాయుధాలు చాలా శక్తివంతమైనవని తెలుసు అందుకే ఆ ఆయుధాల ఫార్ములా మాకు కావాలి" చెప్పాడా అధికారి.

ఆలోచనల్లోపడ్డాడు మహంత.

"తెలివైనవాడు ఫార్ములాల జోలికి పోడు. ఆయుధాలు సేకరిస్తాడు. మీకు ఆయుధాలు సరఫరా చేస్తాను" నవ్వుతూ చెప్పాడు మహంత.

ఒప్పందం కుదిరింది. ఆరువేల కోట్ల అమెరికన్ డాలర్లు.

రహస్య సమావేశం ముగిసింది.

తను పర్సనల్‌గా డీల్ చేసిన ఏ వ్యాపార ఒప్పందమూ ఎప్పుడూ ఫెయిల్ కాలేదు.

దర్జాగా నవ్వుకున్నాడు మహంత.

“ఒప్పందం విషయం మరోసారి ఆలోచించావా?” అడిగాడు సురేంద్రరాయ్.

“నువ్విలా అడుగుతావని నాకు తెలుసు. ఆయుధాల వ్యాపారం చేసేవాడు నరహంతకుడు కాదు.......ఆయుధాల్ని తయారుచేసేవాడు నరహంతకుడు......నేను ధర్మవ్యాధుడు లాంటివాడ్ని! నేను మేకను చంపను! చంపిన మేక మాంసాన్ని అమ్ముతాను. ఇది ధర్మసమ్మతం! శాస్త్ర సమ్మతం........ఆయుధ సమ్మతం కూడా” నవ్వుతూ మహంత.

“నీలాంటి తెలివైనా ఆయుధ వ్యాపారులు తమ తెలివితేటలతో దేశాల్ని బంతులుగా చేసి ఆడుకుంటున్నారు.”

“తప్పదు మిత్రమా! వ్యాపారం, బిజినెస్........బిజినెస్‌కు దేశమా, జాతి, ప్రేమ, అభిమానం వుండవు. నీకు గానీ, నాకు గానీ మనం పుట్టిన ఇండియా మీద ప్రేమ వుందంటావా? కాశ్మీర్‌ను భారతదేశం నుండి విడగొట్టడానికి ప్రయత్నిస్తున్న వాళ్ళందరూ మనలాంటివాళ్ళే........మనకు దేశ ప్రయోజనాలకన్నా, స్వప్రయోజనాలే మిన్న! కుక్కల్లా కొట్లాడుకునే దేశాలకు బిస్కట్లలా ఆయుధాల్ని డాలర్స్ కోసం వేస్తున్నాం. ఇదే మన బిజినెస్ ప్రిన్సిపల్........! అండర్‌స్టాండ్......?” విషస్‌గా, విగరస్‌గా నవ్వాడు మహంత.

అదే సమయంలో కార్డ్‌లెస్ టెలిఫోన్‌తో లోనికొచ్చిన పి.ఎ. రాబర్ట్ మర్చంట్ వైపు చూసి తలెగరేశాడు మహంత.

“ప్రమోద్ ఫ్రం ఢిల్లీ” చెప్పి ఫోన్ అందించాడతను.

ప్రమోద్ చెబుతున్న మాటలను వింటున్నాడు మహంత.

“దేశ్‌ముఖ్ ప్రస్తుతం అమ్మాయిలతో చాలా బిజీగా వున్నారు సర్! రోజుకో అమ్మాయి! బిజినెస్ కూడా పట్టించుకోవడంలేదు. ఈ వయసులో ఆయన.........” ఆశ్చర్యం వ్యక్తం చేశాడు ప్రమోద్.

“ఇన్నేళ్ళ తర్వాత జీవితంలోని మాధుర్యం గురించి గుర్తొచ్చిందేమో........”

“బొంబాయిలోని టాప్‌గ్రేడ్ స్టార్‌లెట్స్‌తో..........” చెప్పాల్సింది చెప్పి ఫోన్‌పెట్టేశాడు ప్రమోద్.

“దేశ్‌ముఖ్ బాలీవుడ్ స్టార్‌లెట్స్‌తో ఎంజాయ్ చేసే కార్యక్రమములో పడ్డాట్ట! గుడ్........మనం హాలీవుడ్‌ని దున్నెయ్యలేదూ........అలాగే జోగ్గా అన్నాడు మహంత.

“అరవై ఏళ్ళకు మగవాడిలో శారీరకంగానే కాదు, మానసికంగా కూడా కొన్ని మార్పులొస్తాయి. నిగ్రహించుకున్న వాళ్ళు పుణ్యం, పురుషార్థం అంటారు నిగ్రహించుకోలేనివాళ్ళు యిలా.....” సురేంద్రరాయ్ అన్నాడు.

“యాసర్ అరాఫత్ సుహాను పెళ్ళిచేసుకున్నట్టు.....అంటే మనతో చేసిన ఛాలెంజ్‌ను ముసిలాడు మరిచిపోయాడన్నమాట.........” కాసేపు అలోచనలో పడ్డాడు మహంత.

చెయ్యరు" సురేంద్రరాయ్ అన్నాడు నవ్వుతూ.

"తప్పు చెయ్యరు. కానీ తప్పు చేసేటట్టు చెయ్యొచ్చు. " సాలో చనగా అన్నాడు మహంత.

"అయితే ఆయన పందేన్నీ సీరియస్‌గా తీసుకోనప్పుడు, నువ్వు తీసుకోవడం......" అర్థోక్తిలో ఆగిపోయాడు రాయ్.

"ఇటీజ్ ఏ క్లాసిక్ స్ట్రగుల్ అండ్ ఇట్ ఉడ్ నాట్ ఎండ్ ఆంటిల్ ఒన్ ఆఫ్ ది టు మెన్ హేడ్ వన్........." లివింగ్ రూమ్‌లో కెళుతూ అన్నాడు మహంత ఒక్కసారి అతని ముఖం సీరియస్‌గా అయిపోయింది.

ఆ సీరియస్‌నెస్‌కి కారణం అర్థంకాలేదు. సురేంద్రరాయ్‌కి.

*        *    *    *    *    *    *    *    *    *

బొంబాయిలోని మడ్ ఐలెండ్.......

రహేజా కాటేజ్‌లోకి అడుగుపెట్టింది ప్రఖ్యాత హిందీ సంచలనటి పూజాబేడీ!

ఆమెకు స్వాగతం పలికాడు దేశ్‌ముఖ్ పి.ఎ. సుభాష్‌చంద్ర.

"బొంబాయిలోని నా ఎపార్టుమెంటు నుంచి ఈ మడ్ ఐలాండ్‌కి నేను రావడానికి పది లక్షలిచ్చిన వ్యక్తిని నేను చూడాలనుకుంటున్నాను"

గుండ్రటి కళ్ళను గిరగిరా తిప్పుతూ, సోఫాలో కూలబడుతూ అందామె.

"మీకాయన కనబడడు" ఆమెకు ఎదురుగా కూర్చుంటూ అన్నాడు సుభాష్‌చంద్ర.

"ఒక సినిమాకి మీరెంత రెమ్యునరేషన్ తీసుకుంటారు?" అడిగాడు సుభాష్‌చంద్ర.

చెప్పింది పూజాబేడీ.

"మొత్తం సినిమా షూటింగ్ వుండేది రెండు నెలల నుంచి మూడు నెలల అంతేనా?"

అవునన్నట్టుగా తలూపిందామె.

"మిస్ పూజాబేడీ! ఈ సూట్లో మీరు పదిహేను రోజులుండండి........చాలు! మీకేం కావాలో అన్నీ మీ కాళ్ళ దగ్గరకొస్తాయి. అలాగే ఈ పదిహేనురోజులూ మీరిక్కడుండటానికి రెమ్యునరేషన్ - ఒక సినిమాకి మీరు తీసుకునే ఎమౌంట్‌కి రెట్టింపు"

"ఫిఫ్టీన్‌డేస్‌కి డబుల్ ఎమౌంటా?" పొడవాటి ముక్కుని షోగ్గాచేత్తో రాసుకుంటూ అడిగింది పూజాబేడీ.

"ఎస్! డబుల్ ఎమౌంట్........."

"ఇంతకీ నేనిక్కడేం చెయ్యాలి?"

"దేశంలోని పత్రికలన్నిటికీ ఇంటర్వ్యూ లివ్వాలి."

"ఇంటర్వ్యూలా! ఏమని?" సూటిగా ప్రశ్నించిందామె.

ఆయనకూ మధ్యన రహస్య ప్రేమ వ్యవహారం నడుస్తోందని........ఒక న్యూస్‌ని సెన్సేషనల్ న్యూస్‌గా ఎల చెయ్యాలో మీకు తెలుసనుకుంటాను......"

"కామసూత్ర కండోమ్స్ యాడ్‌లాగా......" నవ్వుతూ అంది పూజా బేడి.

"అలాగే అనుకోండి"

"నేను పిలిస్తే ప్రెస్ రిపోర్టర్స్ కాదు..........ప్రెస్ ఓనర్సే వస్తారు........అయినా ఎందుకిదంతా?

ఆయన జెంటిల్‌మెన్ అని విన్నాను. ఆయన్నెందుకు అన్‌పాపులర్ చేయాలనుకుంటున్నారు? మీ బిజినెస్ రైజ్‌అవలా........? ఇంతకీ ఇంత మాస్టర్ ప్లాన్ వేసి శత్రువుని దెబ్బతీయాలనుకుంటున్న

మీ బాస్ ఎవరో తెలుసుకోవచ్చా?" సూటిగా అడిగింది పూజాబేడి.

"దేశ్‌ముఖ్......."

"దేశ్‌ముఖ్......... మీ బాసా? మరి ఇదంతా ఎందుకు?" ఆశ్చర్యంగా ప్రశ్నించిందామె.

"మీ ప్రశ్నలకు జవాబులు కావాలంటే మీ స్థానంలో ఇంకొకరు వుంటారు" సీరియస్‌గా అన్నాడు సుభాష్‌చంద్ర

మరి మాట్లాడలేదు పూజాబేడి.

హేండ్‌బేగ్‌లోంచి చెక్‌ను తీసిచ్చాడు సుభాష్‌చంద్ర.

థర్టీ లాక్స్........పర్డ్ టూ లాక్స్ .......నోరెల్లబెట్టిందామె. ఆపైన మత్తుగా నవ్విందామె.

ఆ నవ్వుని పట్టించుకోలేదు సుభాష్‌చంద్ర.

* * * * * * * * * * * * *

స్విమ్మింగ్ పూల్లోంచి బయటికొచ్చి, ఒడ్డునున్న చెయిర్లో కూర్చుని నాలుగువైపులా చూసింది నిశాంత.

హోటల్ వెనకనున్న స్విమ్మింగ్‌ఫూల్ ప్రాంతమంతా ఏకాంతంగావుంది రాత్రి కురిసిన మంచుగాలి ఇంకా పోలేదు వంట్లో సన్నటి చలి........

అన్ని కాలాల్లోనూ చన్నీటి స్నానం చేయడం అలవాటు ముఖ్యముగా చలికాలంలో .......ఇంటి వెనక, దిగుడు బావి పక్కన, పొలాల్లోకి వెళ్ళే మగవాళ్ళ చూపులు పడకుండా స్నానం చేసిన పల్లెటూరు రోజులు గుర్తుకొచ్చాయి నిశాంతకు.

ఆ రోజుల్ని జ్ఞాపకం చేసుకోవడం కోసమే చన్నీటి స్నానం చేసిందామె రాత్రి పన్నెండు గంటల వరకూ దేశ్‌ముఖ్ నుంచి వచ్చేఫోన్‌కాల్ కోసం ఎదురుచూసింది రాలేదు.

"ప్రతిరోజూ నీ ప్రోగ్రామ్......నువ్వు రెస్టారెంట్‌కి బయల్దేరేముందు అందుతుంది. ఆ షెడ్యూల్ ఏముంటుందో అదే నీ డైలీ ప్రోగ్రాం" దేశ్‌ముఖ్ చెప్పిన మాట గుర్తుకొచ్చింది.

మరో అరగంట గడిచింది.

టిఫిన్ చేస్తూ గోడ గడియారం వైపు చూసింది. సరిగ్గా తొమ్మిది గంటలు! తన ప్రోగ్రామ్ విషయం ఆయన మర్చిపోయాడా?

ఆ రోజు తనేం చేయాలో ఎలా చెప్తాడాయన? ఫోన్ చేస్తాడా..........

లేక ......తను ఫోన్ చేస్తే........

"ఎట్టి పరిస్థితుల్లోనూ నువ్వు నాకు ఫోన్ చెయ్యడానికి వీల్లేదు" ఆయన చెప్పిన రెండో మాటగుర్తుకొచ్చింది.

టిఫిన్ పూర్తిచేసి, అన్యమనస్కంగా కారిడార్‌లో పచార్లు చేస్తోంది నిశాంత.

తొమ్మిది రైంది.

సూట్‌కి తాళం వేసి మెట్లు దిగి కౌంటర్ వైపు నడిచింది నిశాంత. ఆ కీని అందుకుంటూ కౌంటర్‌లోని వ్య క్తి నిశాంత వైపు చూసి షూట్ లెవెన్........నిశాంత కదూ?"

"ఎస్"

"ఒన్ కవర్ ఫర్‌యూ" తీసి అందించిందిమె. బ్రౌన్ కలర కవర్. గబగబా విప్పింది. అందుల్లో బ్లూ కలర్ పేపర్. ఆ పేపర్ టైపు చేసిన అక్షరాలు.

ఆ రోజు నిశాంత ఏం చేయలో అందులో వుంది.

"ఎవరిచ్చారు?" ఆసక్తితో అడిగింది ఆమె.

"మీరు స్విమ్మింగ్‌పూల్‌కి వెళ్ళినప్పుడు మీ కోసం ఒక వ్య క్తి వచ్చాడు. మీకిమ్మని చెప్పి వెళ్ళిపోయాడు" చెప్పి తన పనిలో తన నిమగ్న మైపోయింది. ఆ కౌంటర్‌లోని క్లర్క్.

ఎవరా వ్య క్తి? బొంబాయి నుంచి ఇందుకోసమే దేశ్‌ముఖ్ పంపించాడా? అలోచిస్తూ పోర్టికోలోకెళ్ళింది.

అప్పటికే అక్కడ మారుతీ వ్యాన్ సిద్ధంగా వుంది.

మరో మూడు నిమిషాల తర్వాత మారుతీ వ్యాన్ ఆ హోటల్లోంచి బయటపడింది.

దారిలో దేశ్‌ముఖ్ నుంచి వచ్చిన మెసేజ్‌ని చదువుకుంది నిశాంత.

"సాయంత్రం సరిగ్గా నాలుగు గంటలకు నువ్వు డెహ్రాడూన్ మరిచిపూర్ రోడ్డులోనున్న దేవతా గుర్తుకురాగానే ఆ పేపర్‌ని నాలుగు ముక్కలుగా చేసి వ్యాన్‌లోంచి బయటకు విసిరేసింది నిశాంత.

* * * * * * * * * *

సరిగ్గా నాలుగు గంటలు........

మారుతీ వ్యాన్‌ను స్వయంగా డ్రైవ్ చేస్తోంది నిశాంత. రోడ్డు కుడి వైపుకు వ్యాన్‌ను మలుపు తిప్పుతూ రోడ్డు పక్కన కన్పించిన బోర్డు, ఆ బోర్డుకు కొంచెం దూరంలో వున్న పురాతన శిథిల భవనాన్ని చూసి ఆసక్తిగా వ్యాన్‌ని స్లో చేసి ఆ బోర్డు వైపు చూసింది.

సర్ జార్జి ఎవరెస్ట్ హౌస్.

సర్ జార్జి ఎవరెస్ట్ ఈస్టిండియా కంపెనీ నుంచి భారతదేశానికి వచ్చిన మొట్టమొదటి సర్వేయర్ జనరల్ ఆఫ్ ఇండియా. భారతదేశానికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా హిమాలయాలలోని అతి ఎత్తయిన పర్వతానికి ఎవరెస్ట్ పర్వతం అని ఆయన పేరు  పెట్టారు. ముస్సోరీలో 1839 ప్రాంత్రం ఇంగ్లీషువారి కోసం భీభీఖానా గెస్టుహౌస్‌ని ఎవరెస్ట్ నిర్మించాడు.

ఆ శిథిల భవనం వైపు ఒకసారి చూసి గేరు మార్చి, యాక్సిలేటర్ నొక్కింది ఆమె.

మాల్‌దేవతా దేవాలయం అక్కడకు ఏడు కిలోమీటర్ల దూరంలో వుంది.

చేతి  గడియారం వైపు చూసుకుంది ఆమె.

మూడు ఇరవై అయిదు నిమిషాలు

దట్టమైన చెట్ల మధ్య ఆ దేవాలయం.

సమీప గ్రామాలకు చెందిన ప్రజలు అక్కడున్న దేవతను ప్రతిగురువారం కొలుస్తారు.

బారులు బారులుగా వెళుతున్న జనం.

గుడికి ఇరవై అడుగుల దూరంలో చెట్ల కొండెక్కుతున్న కొద్దీ చలిగాలి ఎక్కువవుతోంది.చుట్టూ మంచు........చెట్లను కప్పేస్తున్న మంచు. జానపద సినిమాలలో రాక్షసుడి కంటికి కనిపించే చిన్న సైజు నగరంలో మారిపోయి నట్టుగా ముస్సోరి.

దేవాలయ ప్రాంగణంలో పిట్టగోడ మీద కూర్చుంది నిశాంత ఆ గుడికి రావడానికి రెండు దారులున్నాయి.

ఆ దారుల వైపు చూస్తోంది.

ఎక్కడా బ్లూ కలర్ మారుతీ కారు కనిపించలేదు.

అరగంట గడిచింది.

సడన్‌గా సిద్ధార్థ ప్రోగ్రామ్‌లో మార్పొచ్చిందా?

తన వైపు  వింతగా చూస్తూ మాట్లాడుకుంటూ వెళ్ళిపోతున్న పల్లెజనం.

మరో అరగంట గడిచింది

సిద్ధార్థ వస్తే ఏం చేస్తుంది తను. విష్ చేస్తుంది?  నవ్వుతుందా? ఎలా? ఎలా?

సిద్ధార్థను తను ఆకర్షించాలంటే........

రక రకాలుగా ఆలోచిస్తోంది ఆమె.

ఎక్కడ్నుంచో గాల్లో తేలుకుంటూ వచ్చినట్లుగా చీకటి వచ్చేసింది.

అయిదు ఇరవై అయిదు నిమిషాలు.

గుడి ప్రాంగణంలో దీపాలు వెలిగాయి.

సిద్ధార్థ మరి రాడు.  దేశ్‌ముఖ్ ఎక్కడో పొరపాటుపడ్డాడు నెమ్మదిగ లేచి ముందుకడుగేసింది.

[illegible] మెట్లు దిగుతోంది.

చల్లగాలి వీచినప్పుడల్లా సన్నటి చలి.

మెట్లు దిగుతూ పక్కకు చూసింది. మెట్ల పక్కన పెద్ద పళ్ళెంతో అమ్ముతున్న పులిహోర. దేవతా ప్రసాదం.